W W W.EPAPER.MAHADAILY.COM
మహా పత్రిక
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
17-11-2025




## మంత్రి తుమ్మలను కలిసిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సేవలు, ప్రభుత్వ పథకాల అమలు వంటి పలు అంశాలపై సమావేశంలో విస్తృత చర్చ జరిగింది.




# ప్రజా ప్రభుత్వానికి సంపూర్ణ ఆశీస్సులు

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితమే సాక్ష్యం : మంత్రి పొంగులేటి

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితమే ప్రజా ప్రభుత్వానికి ప్రజల సంపూర్ణ ఆశీస్సులు ఉన్నాయనడానికి తిరుగులేని సాక్ష్యమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఉద్ఘాటించారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ రెండు కళ్లుగా భావించి ముందుకు సాగుతున్నామని, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నింటినీ చిత్తశుద్ధితో అమలు చేస్తుండడం వల్లే అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందుతున్నామని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం నాడు మంత్రి ఇల్లెందు పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఎంపీ పోరిక బలరాం నాయక్‌తో కలిసి విస్తృతస్థాయిలో పర్యటించారు.

### ప్రభుత్వాసుపత్రి సేవలు భేష్

ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త నిల్వ కేంద్రాన్ని (బ్లడ్ స్టోరేజ్ యూనిట్) ప్రారంభించిన మంత్రి, రక్తదాన శిబిర ఏర్పాటును అభినందించారు. గిరిజన, పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నందుకు వైద్య సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఆసుపత్రి సేవలు 'భేష్' అని మెచ్చుకున్నారు.

### అభివృద్ధి పనులకు శ్రీకారం

సత్యనారాయణపురం, నెం. 2 బస్తీ, ఎన్జీవోఎస్ కాలనీల్లో వంతెనల నిర్మాణంతో పాటు, ఆర్ అండ్ ఆర్ కాలనీలో సిమెంట్ రహదారులు (సీసీ రోడ్లు), జంక్షన్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఇల్లెందు సమగ్రాభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇందుకోసం అధిక నిధులు కేటాయిస్తూ పనులను వేగవంతం చేస్తున్నట్లు ఆయన తెలిపారు.




## మధిర చేరుకున్న ఎంఎల్‌సి కవిత

ఎర్రుపాలెం మండలం జమలాపురంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకునేందుకు తెలంగాణ జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆదివారం రాత్రి మధిరకు చేరుకున్నారు. శాతవాహన సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లో హైదరాబాద్ నుంచి బయలుదేరిన ఆమె మధిర రైల్వే స్టేషన్‌కి చేరుకున్నారు. మధిరలోని ఒక ప్రైవేట్ గృహంలో రాత్రి ఆమె బస చేస్తారు. అనంతరం సోమవారం ఉదయం జమలాపురం వెళ్లి శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకోనున్నారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు ఆమె పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తిచేశారు.




## రాష్ట్రంలో మూడు ముక్కలాట పాలన

- బీసీ రిజర్వేషన్ బిల్లు కు మూడు పార్టీలు డ్రామాలు ఆడుతుంది..
- హామీలు నెరవేర్చే దిశగా ప్రభుత్వం లేదు..
- జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్న అభివృద్ధి లేదు..

బీసీ రిజర్వేషన్ బిల్లులో మూడు పార్టీలు మూడు ముక్కల ఆట ఆడుతున్నారని ఎం ఎల్ సి ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ లు ధ్వజమెత్తారు. ఆదివారం ఖమ్మం జిల్లా తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు... రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్, ఎంఐఎం పాలన నడుస్తోందని వారు విమర్శించారు.




## ఇందిరమ్మ ఇళ్ల పేరుతో.. ఇసుక అక్రమ రవాణా

ఇందిరమ్మ ఇండ్ల పేరిట ఖమ్మం జిల్లాలో పలుచోట్ల ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది.. ఇసుకాసురులు లబ్ధిదారుల పేరు చెప్పి ఇతర నిర్మాణాలకు తరలిస్తే చొమ్ము చేసుకుంటున్నారు .. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఇస్తున్న కూపన్లను ట్రాక్టర్ల ఓనర్లు పక్కదారి పట్టిస్తున్నారు...

FOLLOW: @ANNTELUGU
17-11-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# ఆకర్షణీయమైన ప్రకటనలతో సైబర్ మోసాలు

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీపీ సునీల్ దత్ ఆదేశం

**ఖమ్మం, మహా:** సాంకేతికత ఎంత వేగంగా పురోగమిస్తుందో, మోసగాళ్ల పద్ధతులు కూడా అదే వేగంతో మారుతున్నాయి. సాధారణ ఓటీపీ మోసాల నుండి ఒక అడుగు ముందుకేసి, సైబర్ మోసగాళ్లు ఇప్పుడు నకిలీ ఐపీవోలు నకిలీ ట్రేడింగ్ యాప్‌ల రూపంలో ప్రజలపై 'న్యూ ఏజ్' పంజా విసురుతున్నారు. ఈ నూతన మోసాల పట్ల ఖమ్మం ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని పోలీసు కమిషనర్ సునీల్ దత్ హెచ్చరించారు. ''తక్కువ పెట్టుబడితో పెద్ద లాభాలు, డబ్బు రెట్టింపు హామీ'' వంటి లోభనీయమైన ఆన్‌లైన్ ఆకర్షణల వలలో పడితే, క్షణాల్లో కష్టార్జితం మాయమవుతుందని ఆయన స్పష్టం చేశారు. సైబర్ నేరాలను అరికట్టడానికి ప్రతి పౌరుడు వ్యక్తిగతంగా అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. సైబర్ నేరగాళ్లు ప్రజల విశ్వాసాన్ని చూరగొనడానికి కొత్త మార్గాలను అనుసరిస్తున్నారు. నకిలీ ఐపీవో మోసాలలో, మోసగాళ్లు ప్రముఖ, విశ్వసనీయ కంపెనీల కొత్త ఐపీవో విడుదల అవుతున్నట్లుగా అచ్చం నిజంలా కనిపించే ప్రకటనలు తయారు చేస్తారు. ఒరిజినల్ వెబ్‌సైట్లను పోలిన నకిలీ వెబ్‌సైట్లను సృష్టించి, ఆ లింకులను వాట్సాప్, టెలిగ్రామ్, ఫేస్‌బుక్ ద్వారా ప్రచారం చేస్తారు. ఈ నకిలీ లింకులలో ప్రజల బ్యాంక్ ఖాతా వివరాలు, ఆధార్, పాన్ నెంబర్లు, యూపీఐ సమాచారాన్ని నమోదు చేయిస్తారు. డబ్బు బదిలీ అయిన వెంటనే



వెబ్‌సైట్ లేదా సోషల్ మీడియా ఐడీలను మూసివేసి మాయమవుతారు. నకిలీ ట్రేడింగ్ యాప్‌ల వలలో, రోజుకు వేలల్లో లాభం, నిశ్చితమైన శాతం వంద రాబడి వంటి ఆకర్షణీయమైన సందేశాలతో యూట్యూబ్, టెలిగ్రామ్, వాట్సాప్ గ్రూపుల్లో నకిలీ యాప్‌లను ప్రచారం చేస్తారు. మొదట చిన్న మొత్తాన్ని పెట్టుబడి పెట్టమని చెప్పి, యాప్‌లో కృత్రిమంగా భారీ లాభాలు చూపించి బాధితులకు నమ్మకం కలిగిస్తారు. పెద్ద మొత్తంలో డబ్బు పెట్టిన తర్వాత, దానిని విత్‌డ్రా చేయాలంటే పన్ను, సేవా రుసుము, ప్రాసెసింగ్ ఫీజు పేరుతో అదనపు డబ్బులు వసూలు చేసి, చివరికి యాప్ యాక్సెస్ పూర్తిగా నిలిపివేస్తారు. ప్రజల కష్టార్జితాన్ని సైబర్ నేరాల నుండి కాపాడుకోవడానికి పోలీసు కమిషనర్ సునీల్ దత్ కొన్ని కీలక జాగ్రత్తలను సూచించారు. ఐపీవో లేదా పెట్టుబడులకు సంబంధించిన ఏ సమాచారానికైనా సెబీ ఎన్ఎస్ఈ , బిఎస్ఈ వంటి అధికారిక వెబ్‌సైట్లను మాత్రమే సందర్శించాలి. సోషల్ మీడియా , వ్యక్తిగత మెసేజీల ద్వారా వచ్చే లింకులను అస్సలు నమ్మవద్దు. ట్రేడింగ్‌లో లేదా పెట్టుబడులలో ఎవరైనా లాభానికి హామీ, డబ్బు రెట్టింపు అని చెబితే అది 100% మోసమే అని ప్రతి ఒక్కరూ గ్రహించాలి, ఎందుకంటే పెట్టుబడులు మార్కెట్ రిస్కుకు లోబడి ఉంటాయి. ట్రేడింగ్ యాప్ లేదా వెబ్‌సైట్, సెబీ లేదా ఆర్బీఐ వద్ద అధికారికంగా నమోదు అయిందో లేదో తప్పకుండా పరిశీలించాలి. అంతేకాకుండా, రిజిస్ట్రేషన్ ఫీజు ,అడ్వాన్స్ పేమెంట్ పేరుతో ఎవరైనా డబ్బు అడిగితే వెంటనే నిరాకరించాలి. ఏవైనా సందేహాస్పదమైన ఫోన్‌కాల్‌లు, వీడియో కాల్‌లు లేదా మెసేజీలు వచ్చి పెట్టుబడి పెట్టమని ఒత్తిడి చేస్తే, ఆలస్యం చేయకుండా దగ్గరి పోలీసు స్టేషన్ లో లేదా సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని వారు తెలిపారు..

## నకిలీ విత్తనాలు అంటగట్టారు...!

**నేలకొండపల్లి, మహా:** తమకు నకిలీ విత్తనాలు అంటగట్టారని... తమకు న్యాయం చేయాలని బాధిత రైతులు వ్యవసాయాధికారులను ఆశ్రయించారు. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని బోదులబండ గ్రామానికి చెందిన కుక్క వీరమ్మ, కుక్క గురవయ్య, కుక్క చంద్రయ్య లు మొత్తం 15 ఎకరాలలో వరి సాగు చేశారు. వరి విత్తనాలను సూర్యాపేట జిల్లా, కోదాడ లోని ఓ దుకాణం వద్ద 21 విత్తన ఫ్యాకెట్ల ను కొనుగోలు చేశారు. దుబ్బు కట్టలేదు... వరి గింజ పూర్తిగా పాలు పోసుకోలేదు. ఎకరానికి కనీసం 10 బస్తాలు కూడ దిగుబడి వచ్చే పరిస్థితి లేదు... ఈ విషయం పై సంబంధిత డీలర్ ద్వారా కంపెనీ కి ఫిర్యాదు చేసినా పట్టించుకోవటం లేదని ఆరోపించారు. ఈ విషయం పై బాధిత రైతులు వ్యవసాయాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు స్థానిక ఏఈవో అవినాష్ ఆదివారం క్షేత్ర స్థాయిలో వరి పంట ను పరిశీలించారు. నివేదిక ను అధికారులకు అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాధిత రైతులు మాట్లాడారు.. తమకు కల్తీ విత్తనాలు అందించి మోసం చేశారని.. తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. మోసం పై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.



## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**కారేపల్లి,మహా:** పేకాట ఆడుతున్న విశ్వసనీయ సమాచారం మేరకు కారేపల్లి మండలంలోని సూర్యా తండా గ్రామ శివారులో పేకాట స్థావరంపై కారేపల్లి పోలీసులు ఆదివారం దాడులు నిర్వహించడం జరిగిందని కారేపల్లి ఎస్సై గోపి తెలిపారు. పేకాట ఆడుతున్న వారి నుంచి రూ.23500 నగదు, మూడు



సెల్ ఫోన్లు, ఒక బైక్ ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పేకాట ఆడుతున్న వారిలో ఇద్దరు పరార్ కాగా ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు. పేకాట ఆడుతున్న వారి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గోపి తెలిపారు.

## అయ్యప్ప స్వామికి నేయాభిషేకం

**టేకులపల్లి మహా:** టేకులపల్లి మండలం బి కాలనీ గ్రామం లో గుగులోత్ హుస్సేన్ స్వామి దంపతులు అయ్యప్ప స్వామి కి అభిషేకం రామాలయం పీఠం గురు స్వాములు జయంత్.స్వామి మన్సింగ్ గురు స్వాముల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం లో కార్యక్రమంలో రామాలయ పీఠం స్వాములు 40 మంది పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు అయ్యప్పలకు అన్నదానం మధ్యాహ్న సమయంలో నిర్వహించారు

## గన్యాతండాలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన

**కూసుమంచి, మహా:** కూసుమంచి మండలం, లింగారం తండా గ్రామపంచాయతీ శివారు గన్యతండాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం నూతనంగా సీసీ రోడ్ల నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా



నాయకులు మాట్లాడుతూ తండాలను అభివృద్ధి చేయడంలో భాగంగా తండాలకు భారీగా నిధులు మంజూరు చేస్తున్న రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు గుగులోతు వేణు, గుగులోతు బిచ్చ, గుగులోతు లచ్చు నాయక్, బానోతు రవి, కిషన్, బాలాజీ,వీరన్న, బాసు, కొట్య,మోహన్, మస్తాన్, మహేందర్, జయరాం, సేవ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించండి: యూటీఎఫ్

**కూసుమంచి, మహా:** ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ యూటీఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఖమ్మం యూటీఎఫ్ భవన్ లో కూసుమంచి మండల 12వ మహాసభ మండల



అధ్యక్షులు చిలకల శ్రీనివాసరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా షేక్ రంజాన్ మాట్లాడుతూ, ఉద్యోగ ఉపాధ్యాయులకు రావాల్సిన డి ఏ, బకాయిలను వెంటనే చెల్లించాలని, ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అలాగే ఉపాధ్యాయులకు టెట్ నుండి మినాయింపు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. గత సంవత్సరం కులగణన చేసిన సర్వే రెమ్యూనరేషన్ ఉద్యోగ ఉపాధ్యాయులకు సంవత్సరం కాలం దాటిన ఇంకా ఇవ్వలేదన్నారు. రెమ్యూనరేషన్ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా చిలకల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా మండవ. నర్సయ్య, ఉపాధ్యక్షులుగా శ్రీనివాసరాజు నాగలక్ష్మి, కోశాధికారిగా బాబురావు ఆడిటర్గా శ్రీనివాసరావు, కార్యదర్శులుగా నరసింహారావు, వీరబాబు, జమీల్ పాషా, పంతు ఉపేంద్ర, జుబేదా బేగం మొదలగు వారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## పాత్రికేయ రంగం సమాజానికి మార్గదర్శకం

**ఖమ్మం సిటీ , మహా:** ప్రజాస్వామ్య దేశంలో పాత్రికేయ రంగం సమాజానికి మార్గదర్శకం అని, బ్రిటిష్ కాలం నుండి పత్రికా రంగం ప్రజల విశ్వాసాన్ని పొందిందని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి అన్నారు.




ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఆదివారం జాతీయ పత్రిక దినోత్సవ వేడుకలను ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చిర్రా రవి, గుద్దేటి రమేష్ బాబు లు మాట్లాడుతూ... అనాదిగా పాత్రికేయ రంగం సమాజానికి మార్గదర్శకంగా ఉండి వారు అందిస్తున్న వార్తలు పత్రిక రూపంలో ప్రజల మన్నులను పొందుతున్నాయని అన్నారు. 1966లో జస్టిస్ జె.ఆర్ ముధోల్కర్ నేతృత్వంలో ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పీసీఐ) ఏర్పడిందని, అదే ఏడాది నవంబరు 16 నుంచి ఇది పని చేయడం ప్రారంభించిందని, ఏటా ఇదే తేదీన 'జాతీయ పత్రికా దినోత్సవం'గా కొనసాగుతూ వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, జర్నలిస్ట్ నాయకులు కూరపాటి నరేష్, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, ఎస్.డి యాదగిరి, శ్రీధర్, రోజా, ఉల్లోజు రమేష్, పెంటి వెంకటేశ్వర్లు, పులి శ్రీనివాస్, ఉపేందర్, కొండల్, కెమెరామెన్ శంకర్, శంకర్, పానకాలరావు, జీవన్ రెడ్డి, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెలో వన సమారాధన సందడి

**నేలకొండపల్లి, మహా:** మండలం లోని వివిధ గ్రామాలలో ఆదివారం వన సమారాధన సందడి నెలకొంది. అప్పలనరసింహాపురం లో వన భోజనాల కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. అంతా కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎత్తిపోతుల పథకం




ఛైర్మన్ యలగాల భూషయ్య. మీరయ్య, రామారావు, మాజీ సర్పంచ్ యలగాల పద్మ, గోపాలరావు, రామయ్య, యం.వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులు ఐక్యతతో ముందుకు సాగాలి



**మణుగూరు, మహా:** ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో ముందుండి సమాజసేవకు కట్టుబడి, ఐక్యతతో ఎదుగుదలకు కృషి చేయాలని రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు, ఎస్ కే టీ గ్రూప్స్ అధినేత దోసపాటి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని రథం గుట్ట వెన్నెల జలపాతం వద్ద నిర్వహించిన ఆర్యవైశ్యుల కార్తీక మాస వనభోజన మహోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆర్యవైశ్యులు రాజకీయ, వైద్య, విద్య రంగాల్లో విశేష ప్రతిభ కనబరుస్తూ, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. అదే సేవా పరంపరను కొనసాగిస్తూ భవిష్యత్తులో ఆర్యవైశ్యులంతా ఏకమై, ఒకరికొకరు తోడ్పడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ధారా రమేష్, జిల్లా గౌరవ అధ్యక్షురాలు పెండ్యాల రోజా లక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మణుగూరు, అశ్వాపురం, పినపాక, కరకగూడెం మండల ఆర్యవైశ్య కార్యదర్శులతో పాటు మణుగూరు వాసవి క్లబ్, వనిత వైభవం అధ్యక్ష-కార్యదర్శులను ఘనంగా సన్మానించి వారి సేవలను అభినందించారు. పిల్లలకు వినోదాత్మక ఆటలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో దారా రమేష్, ఎలుగూరి నగేశ్ కుమార్, ధారా మల్లిఖార్జునరావు, దోసపాటి నాగేశ్వరరావు, కత్తి రాము, చిత్తలూరి రమేష్, బండారు నరసింహారావు, కడవండి విశ్వనాథ గుప్త, దోసపాటి స్వర్ణ, స్వరాజ్యరావు, కోటగిరి సందీప్, రేపాక వెంకన్న, కేశ రాజేంద్ర ప్రసాద్, గాదం శెట్టి సుబ్రహ్మణ్యం, వందనపు వాసు, చిట్టురి శేషు బాబు, దింటకుర్తి బ్రహ్మయ్య, మిట్టపల్లి శ్యామ్, బొగ్గవరపు అంజలి, కొత్త ఇందుమతి, సుగ్గల బాను తదితర నియోజకవర్గ, మండల, పట్టణ ఆర్యవైశ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎర్రజెండాతోనే కార్మిక జీవితాల్లో మార్పు



**సత్తుపల్లి, మహా:** సి.ఐ.టి.యు ఆధ్వర్యంలో సత్తుపల్లి మండల మహాసభ పట్టణంలోని యు.టి.ఎఫ్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సి.ఐ.టి.యు రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విటల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఉదారవాద నయా విధానాలతో కోట్లాదిమంది కార్మికులు, శ్రామికులు తమ ఉపాధిని కోల్పోతున్నారని అన్నారు. కార్పొరేట్ అధిపతులు అందనంత ఆస్తులు కూడబెడుతుంటే, నేటికీ కోట్ల మంది నిరుపేదలు అర్థాకలితో అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్రానికి పూర్వమే కార్మికులు పోరాడి తెచ్చుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు పరచి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా లేబర్ నల్ల చట్టాలను రూపొందించారని విమర్శించారు. ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారీ వర్గం కార్మిక వర్గంపై ఆధిపత్యం వహిస్తూ దోపిడికి గురి చేస్తుందని, ఈ సంక్షోభాన్ని ఎదుర్కోవాలంటే ఎర్రజెండా అధికారంలోకి రావాలని ఆ దిశగా అని రంగాల్లో విస్తరించేలా సి.ఐ.టి.యు నిరంతరం పోరాటం చేస్తుందని, దీనికి ప్రతి కార్యకర్త తమ సహకారాన్ని అందించాలని కోరారు. సభలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ మాట్లాడుతూ బి.జె.పి కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 26న జరిగే ప్రదర్శన, ధర్నాలలో ప్రజలు విశేషంగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు డబ్బులను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పడం సరికాదని, జీవో నెంబర్ 12ను సవరించాలని శ్రీనివాస్ కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నిక సందర్భంగా ప్రకటించిన మేనిఫెస్టోను త్వరితగతిన అమలుపరచాలని, ఏళ్లు గడుస్తున్న ఆరు గ్యారెంటీల విషయంలో ప్రభుత్వం విఫలమైందని దూయపట్టారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు జిల్లా కమిటీ సభ్యులు కొరికపోకు సర్వేశ్వరరావు, మహిళా సంఘం మండల కార్యదర్శి జాజిరి జ్యోతి, ప్రజానాట్యమండలి డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు సండే సత్యం, అయినంపూడి సదానంద రావు, ఎలగం కృష్ణ, కావూరి వెంకటేశ్వరరావు, అసవత్ కృష్ణ, గార్లపాటి విజయ, బెజవాడ వినోద్, గుంటూరు జయరాజ్, పరస వెంకటేశ్వరరావు, లక్ష్మీ, విస్తరయ్య, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# కుమ్మరి సంగం జిల్లా నూతన కమిటీ ఏర్పాటు



**మణుగూరు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కుమ్మరి సంగం నూతన కమిటీని ఎన్నుకున్నారు. తాడూరు శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంగం అధ్యక్షుడు కుమ్మరి బాలకృష్ణ ప్రజాపతి అధ్యక్షతన, పినపాక నియోజకవర్గం మణుగూరు మండలం కుమ్మరి బజార్ వద్ద ఆదివారం జరిగిన సభలో కమిటీ సభ్యులను ప్రకటించారు. జిల్లా గౌరవ అధ్యక్షులుగా మల్లెల వీరనారాయణ, గౌరవ సలహాదారులుగా పోతుగంటి శ్రీను, ఇందారపు లక్ష్మణ్ నియమితులయ్యారు. జిల్లా అధ్యక్షుడిగా గంగాధరీ వీరయ్య, ప్రధాన కార్యదర్శిగా తిగుళ్ల శ్రీను, జిల్లా ఉపాధ్యక్షులుగా నాగారపు సతీష్ కుమార్, జల్లారపు శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కోశాధికారిగా దామర మల్లయ్య, జిల్లా ప్రచార కార్యదర్శిగా జల్లారపు సత్యం నియమితులయ్యారు. వృత్తిదారుల విభాగం అధ్యక్షుడిగా మామిడి సురేష్, ప్రధాన కార్యదర్శిగా సిలువేరు పుల్లయ్య ఎంపికయ్యారు. అలాగే, జిల్లా ఉపాధ్యక్షులుగా తొర్లికుంట సత్యం, జిల్లా సహాయ కార్యదర్శులుగా ఇందారపు నరేందర్, జుత్తుక సల్మాన్ రాజు నియమితులయ్యారు. జిల్లా కార్యవర్గ సభ్యులుగా గంగాధరపు రవీందర్, నిమ్మనగొట్టి చిన్న రవి, కూనారపు శ్రీనివాసరావు తదితరులు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలను రాష్ట్ర అధ్యక్షుడు కుమ్మరి బాలకృష్ణ ప్రజాపతి అందజేశారు. కార్యక్రమంలో జిల్లా, మండల, మండలంలోని వృత్తిదారుల విభాగ ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికుల బాధలు పట్టించుకోండి

**టేకులపల్లి – మహా:** టేకులపల్లి సింగరేణి హైటెక్ కాలనీలో సోలార్ ప్రారంభించేందుకు వచ్చిన సింగరేణి చైర్మన్ బలరాం గారికి షేక్ యాకుబ్ షావలి రాష్ట్ర అధ్యక్షులు పాయం వెంకన్న రాష్ట్ర కార్యదర్శి వినతి పత్రం అందజేశారు. అనంతరం చైర్మన్ వివరిస్తూ, ఇల్లందు సింగరేణి పూసపెల్లి మైన్ పై అనేక అనుమానాలు ఉన్నాయని అది ప్రారంభం కావడం లేదని పర్మినెంట్ కార్మికుల్ని ఇతర ప్రాంతాలకు బదిలీ చేశారని ఇల్లందులో సింగరేణి కొనసాగిస్తున్నారా లేదా అనే విషయం తేల్చాలని అడిగారు ఇల్లందు జే కే ఓసీలో చనిపోయిన ఎస్డి అమీర్ కాంటాక్ట్ కార్మికుడు చనిపోయాడు హెచ్డిఎఫ్సి అకౌంట్ ద్వారా ఇన్సూరెన్స్ 25 లక్షలు వారి అకౌంట్లో ఉన్నాయి ఇల్లందుకు టైం ఇవ్వండి ఆ కుటుంబానికి 25 లక్షల రూపాయల అందించాలని చైర్మన్ ని అడగటం జరిగిందన్నారు. త్వరలో ఇల్లందు వస్తానని అన్నారు. పూసపల్లి మైన్ కోసం ప్రయత్నం చేస్తున్నామని చైర్మన్ గారు త్వరలో సింగరేణి ఇల్లందు పూసపెల్లి మైన్ ప్రారంభం కోసమే ప్రయత్నాలు జరుగుతున్నాయనిచెప్పారు. ఈ కార్యక్రమంలో, ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ, కే సారయ్య, ఐ ఎన్ టి యు సి ఉపాధ్యక్షులు జే వెంకటేశ్వర్లు డైరెక్టర్ ఆపరేషన్ ఎల్వి సూర్యనారాయణ, డైరెక్టర్ పిపి కొప్పుల వెంకటేశ్వర్లు ఇల్లందు జిఎం వీసం కృష్ణయ్య, ఎస్ ఓ రామస్వామి, పిఓ గోవింద్, పీఎం తుక్కారాం డిజిఎం రవికుమార్, జి.వెంకటేశ్వర్లు ఎస్ అంజిరెడ్డి భూక్య నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు



# ఇందిరమ్మ రాజ్యం పేదలకు వరం



**సత్తుపల్లి, మహా:** పేదల కలైన కూడు,గూడు అందించి పేదలకు వరాలిస్తున్న ఇందిరమ్మ రాజ్యం పేదలకు వరమన్నారు రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ, సమాచార శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి. ఆదివారం పట్టణంలోని 11,22,23 వ వార్డుల్లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డా.మట్టా దయానంద్ విజయ్ కుమార్ తో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనన్న గృహ ప్రవేశాలు చేశారు.11వ వార్డ్ వెంగళరావు నగర్ కాలనీలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు షేక్ చత్తాభి, 22 వ వార్డ్ నేతాజీ రోడ్ లో పాండే సత్యవతి,ఈశ్వరరావు,23 వ వార్డ్ శ్రీనివాస్ టాకీస్ రోడ్ లో కొవ్వూరు వెంకటేశ్వరరావు, విజయలక్ష్మిల ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమం లో పాల్గొన్నారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ గత ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో దగా చేసిందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఇంటిలో సంతోషాలు వెల్లువిరుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, జాతీయ బీసీ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్,సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు దొడ్డా శ్రీను, కమల్ పాషా, సుబ్బారెడ్డి, మాజీ కౌన్సిలర్స్ దూదిపాళ్ళ రాంబాబు, నాగుల్ మీరా, కంటే నాగలక్ష్మి, మాజీ కౌన్సిలర్స్, మహిళా, యూత్, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బేతుపల్లి చెరువులో పడి మత్స్యకారుడు మృతి



**సత్తుపల్లి, మహా:** బేతపల్లి పెద్ద చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. చేపల సోసైటి సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిదిలోని రామానగరం గ్రామానికి చెందిన పిల్లి ఆనందరావు (36) బేతుపల్లి చేపల సోసైటిలో సభ్యుడుగా ఉన్నాడు. ఆదివారం చేపల వేటకు వెళ్ళిన ఆనందరావు ,దర్మాకుల్ తెప్ప ద్వారా చెరువులో చేపల వేట కొనసాగిస్తుండగా, ప్రమాదవశాత్తు అతను విసిరిన వలలో అతనే చిక్కుకుని నీటిలో మునిగి మృతి చెందాడని సోసైటి బాద్యులు తెలిపారు. ఆనందరావు భార్య మణి కూలి పనులు చేస్తుంది. ఇతనికి ఇద్దరు కుమార్తెలు, పెద్ద కుమార్తె ధనూష డిగ్రి మొదటి సంవత్సరం చదువుతుండగా, చిన్న పాప ప్రియదర్శిని ఇంటర్మీడియట్ చదువుతుంది.

# పుస్తకాలకు మించిన స్నేహితులు లేరు



**ఖమ్మం సిటీ, మహా:** పుస్తకాలకు మించిన స్నేహితులు లేరని పుస్తక పఠనం తో విజ్ఞానం లభిస్తుందని ఖమ్మం జిల్లా గ్రంథాలయ కార్యదర్శి కే కరుణ కుమారి అన్నారు . జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు . మూడవ రోజు పుస్తక పఠనం గురించి ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు . చినిగిన చొక్కా అయినా తొడుక్కో మంచి పుస్తకం కొనుక్కో ఉంటే నినాదాలతో గ్రంథాలయం నుంచి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు . ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రంథాలయ కార్యదర్శి కే కరుణ కుమారి మాట్లాడుతూ ఖమ్మం జిల్లా గ్రంథాలయంలో చదివిన ఎంతో మంది నిరుద్యోగులు ప్రభుత్వ ఉద్యోగాలు పొందారని గుర్తు చేశారు . ఈ గ్రంథాలయ వారోత్సవాలలో గ్రంథాలయ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కేవిఎస్ఎల్ ఎన్ రాజు , సెక్రటరీ ఇమామ్ , ప్రత్యేక అతిధులు ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ డిగ్రీ కళాశాల లైబ్రరియన్ పగిడికత్తుల విజయకుమార్ , తెలుగు అసోసియేట్ ప్రొఫెసర్ డా. నిర్మల కుమారి , ఉమెన్స్ కాలేజీ లైబ్రరియన్ మల్లేశం , కామర్స్ అసోసియేట్ ప్రొఫెసర్ ఏఆర్ సత్యవతి , అసోసియేట్ ప్రొఫెసర్ ఆశా కుమారి , జైన్ గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు జె భాస్కర్ , ఎస్ లలిత కుమారి , సుమలత , విజయ కుమారి , నాగలక్ష్మి , రవిబాబు , భూక్యా బాబు , సిహెచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు .

# లైబ్రరీ నిర్మాణానికి భూమి పూజ చేసిన సింగరేణి సిఎండి బలరాం నాయక్

**టేకులపల్లి - మహా:** టేకులపల్లి మండలం ప్రేగళ్లపాడు పంచాయతీలో సింగరేణి సిఎస్ఆర్ నిధులు సుమారు 11 లక్షల గ్రాండ్ తో లైబ్రరీ నిర్మాణానికి భూమి పూజ చేసిన సింగరేణి సిఎండి బలరాం నాయక్ లైబ్రరీ నిర్మాణానికి స్థలదాత శ్యామ్ లైబ్రరీ నిర్మాణానికి భూక్య సాయి ప్రశాంత్ ఆధ్వర్యంలో లైబ్రరీకి కావలసిన నిధులను మంజూరు చేయించి వారి గ్రామంలో లైబ్రరీ నిర్మాణానికి ప్రముఖ పాత్ర పోషించారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్ మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# లక్ష క్వింటాలు కొనుగోలు దళారులను ఆశ్రయించకండి

**నేలకొండపల్లి, మహా:** జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహాకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సహకార అధికారి (డీసీవో) జీ.గంగాధర్ సూచించారు. మండలం లోని వివిధ సోసైటీలలో ఆదివారం జరిగిన సహాకార వారోత్సవాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..జిల్లాలో సోసైటీ ల ద్వారా 154 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు లక్ష క్వింటాల ధాన్యం ను కొనుగోలు చేసినట్లు తెలిపారు. కేంద్రాలలో ధాన్యం విక్రయించిన రైతులకు ఖాతాలో రెండు రోజులలోనే డబ్బులు జమ అవుతాయని అన్నారు. రైతులు కేంద్రాలలో విక్రయించిన వెంటనే టక్ట్ ను జనరేట్ చేయించుకోవాలని సూచించారు. కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు.

# కృషి పట్టుదలతోనే విజయాలు

- ఈ జాబ్ మేళా నిరుద్యోగుల పాలిట వరం
- తెలివితేటలు ఎవరి సొత్తు కాదు
- నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళుతున్నాం
- త్వరలో మల్టీఫెక్స్, షాపింగ్ మాల్స్ ఏర్పాటు
- ఎంఎల్ఏ కూనంనేని
- విజయవంతమైన జాబ్ మేళా
- 8500 మంది నిరుద్యోగులు హాజరు
- సుమారు 3వేల మందికి ఉద్యోగ అవకాశాలు





**భద్రాద్రి బ్యూరో, మహా:** కృషి పట్టుదల సమయ పాలనను పాటించి చదువులు సాగిస్తే విజయాలు వాటంతటవే వరిస్తాయని నేటి యువత పెద్ద ఎత్తున చదువులపై శ్రద్ద పెట్టి భవిష్యత్తు బంగారుమయంగా తీర్చుదిద్దుకోవాలని ఇలాంటి జాబ్మేళాలను సద్వినియోగం చేసుకోని ఉద్యోగాలు సాధించి ఆర్థిక స్థిరత్వాన్ని పెంపొందించుకోవాలని ఈ జాబ్మేళా నిరుద్యోగుల పాలిట వరమని కొత్తగూడెం శాసన సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. సింగరేణి సంస్థ సౌజన్యంతో ఆదివారం కొత్తగూడెం క్లబ్ లో ఏర్పాటు చేసిన మెగాజాబ్ మేళాకు అపూర్వ స్పందన లభించింది. 71 కంపెనీలతో నిర్వహించిన ఈ జాబ్ మేళాకు సుమారు 8500 మంది నిరుద్యోగులు హాజరయ్యారు. వలు కంపెనీలు నిర్వహించిన ఇంటర్వ్యూల్లో ప్రతిభ కనబరిచిన వారికి అప్పటికప్పుడే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ నియామక పత్రాలు జారీ చేయడంతో పాటు వివిధ కంపెనీలు 3వేల మందికిపైగా ఉద్యోగ అవకాశాలు కల్పించాయి. దీంతో నిరుద్యోగ కుటుంబాల్లో సంతోషాలు వెల్లు విరిశాయి. ముందుగా ఎంఎల్ఎ కూనంనేని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, నంగరేణి సంస్థ సి అండ్ ఎండి బలరామ్, సింగరేణి డైరెక్టర్ పా గౌతం పోట్రు, ఎస్పి రోహిత్ రాజ్తో కలిసి జ్యోతి ప్రజల చేశారు. అనంతరం జరిగిన సభలో ఎంఎల్ఎ మాట్లాడుతూ ఉన్నత చదువులు చదువుకుని ఎందరో నిరుద్యోగులుగా ఉన్నారని వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కొత్తగూడెం కేంద్రంగా జాబ్ మేళా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యువత అవకాశాలను అందిపుచ్చుకుని ముందుకు సాగాలని తెలివితేటలు ఏ ఒక్కరి సొత్తుకాదని పట్టుదలతో చదివి పైకి ఎదగాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా ప్రైవేటు రంగాల్లో ఉన్న అవకాశాలు చేజిక్కించుకుని ఆర్థికంగా స్థిరపడాలన్నారు. ఉద్యోగాలు రానివారు నిరుత్సాహానికి గురుకావద్దని భగత్ సింగ్, చేగవేరా, అంబేద్కర్, అబ్రహం లింకన్ వంటివారి జీవితాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. నేడు ఎంతో అవసరమైన కమ్యూనికేషన్ స్కిల్స్ సాంకేతిక పరిజ్ఞానాన్ని క్రమంగా పెంచుకుంటూ ఆంగ్లభాషపై పట్టుపెంచుకోవాలని సూచించారు. కష్టపడి పనిచేసే వారికి మంచి గుర్తింపు వస్తుందని అనుభవం ఎంతో గొప్పదని తెలిపారు. ఓటమి నుంచి నేర్చుకున్న పాఠలాను నెమరు వేసుకుంటూ ఒక్కొక్క మెట్టు పైకి ఎక్కుతూ ముందుకు సాగిన వారు జీవితంలో ఎలాంటి కష్టాలు వచ్చినప్పటికీ చలించరన్నారు. పుట్టగానే ఎవ్వరూ గొప్పవారు కారని పేదరికం నేర్పిన పాఠాలను మదిలో పెట్టుకుని ఎదిగేందుకు ప్రయత్నించిన వారే మేధావులని ప్రస్తుతం మన మధ్యలో ఉన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పి మధ్యతరగతి కుటుంబాల నుండి వచ్చిన వారే అని వారు నేడు నమాజంలో ఉన్నతమైన హొదాల్లో ఉన్నారని అందుకు వారు చేసిన కృషే కారణం అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి జరుగుతుందని ఎన్నడూ జరగని అభివృద్ధి ఈ రెండేళ్లలో ఈ నియోజకవర్గంలో జరిగిందన్నారు. శిథిలావస్తకు చేరిన బస్టాండ్ను పూర్తిగా తొలగించి రూ.16 కోట్లతో నూతన భవనాలు నిర్మించనున్నట్లు తెలిపారు.

# గిరిజన లంబాడి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నూతన జాక్ ఏర్పాటు



**టేకులపల్లి - మహా:** జిల్లా కేంద్రం లో సిఈఆర్ క్లబ్ లో జరిగిన లంబాడి గిరిజన సంఘాల జేఏసీ సమావేశంలో నూతన కమిటీ ఏర్పాటు జాక్ చైర్మన్ గా ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ ను లంబాడి సంఘాలు కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు జాక్ చైర్మన్ మాట్లాడుతూ జీఓ .3 స్థానంలో కొత్త జిఓ సాధన కోసం,విద్యా ఉద్యోగ రాజకీయ జిల్లా గిరిజన జనాభా ప్రతిపాదికన గిరిజనులకు రిజర్వేషన్లు కల్పించాలని ,గోర్ బోలిని 8వ షెడ్యూల్లో చేర్చాలనీ,జిల్లా కేంద్రంలో బంజారా భవన్ నిర్మాణం, సేవాలాల్ మందిర నిర్మాణానికి మూడు ఎకరాల స్థలాన్ని కేటాయించాలని,గిరిజన చట్టాలైన పెసా,1/70,2006 అటవీ హక్కు చట్టం పగడ్బందీగా అమలుచేయాలని,భద్రాచలం ఆలయ కమిటీ చైర్మన్, గిరిజనులకు కేటాయించాలని ,పాల్వంచ పెద్దమ్మ తల్లి దేవాలయం చైర్మన్ స్థానిక గిరిజనులకు కేటాయించాలనీ జిల్లాలోని షెడ్యూల్ ప్రాంతాల్లో జడ్పిటిసి జడ్పీ చైర్మన్ గిరిజన అభ్యర్థితో భర్తీ చేయాలనే ఉద్దేశంతో గిరిజన లంబాడి సంఘాల జాయింట్ ఆక్షన్ కమిటీ పని చేస్తుందని పిలుపునిచ్చారు. జేఏసీ చైర్మన్ గా ఎన్నుకున్నందుకు గిరిజన సంఘాల నాయకులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.

FOLLOW: @ANNTELUGU
2-11-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# ఇందిరమ్మ ఇళ్ల పేరుతో.. ఇసుక అక్రమ రవాణా

**నేలకొండపల్లి, మహా:** ఇందిరమ్మ ఇండ్ల పేరిట ఖమ్మం జిల్లాలో పలుచోట్ల ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది.. ఇసుకాసురులు లబ్ధిదారుల పేరు చెప్పి ఇతర నిర్మాణాలకు తరలిస్తే చొమ్ము చేసుకుంటున్నారు .. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఇస్తున్న కూపన్లను ట్రాక్టర్ల ఓనర్లు పక్కదారి పట్టిస్తున్నారు... లబ్ధిదారుల నుంచి ట్రిప్పుకు రూ 5 వేల చొప్పున వసూలు చేస్తుండడంతో లబ్ధిదారులపై ఆర్థిక భారం పడుతున్నది.. ఇంత జరుగుతున్నా సంబంధిత రెవెన్యూ, మైనింగ్, పోలీసు అధికారులు సైలెంట్ గా ఉండటం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇందిరమ్మ ఇళ్ల పథకం ఇసుక అక్రమ ఇసుక రవాణాకు రాచ మార్గం అయింది. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక పర్మిషన్ ఇవ్వడంతో ట్రాక్టర్ యజమానులకు రెక్కలు వచ్చాయి. ఇసుక అక్రమ రవాణాకు తెరలేపారు. పర్మిషన్ ఉంటే చాలు, రాత్రి పగలు తేడా లేకుండా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అధికారులు మాత్రం పర్మిషన్ ఇచ్చి చేతులు దులుపుకోవడంతో ఇసుక రవాణా చేసే వారికి అడ్డూ అదుపు లేకుండా పోయిందని ప్రజలు అంటున్నారు. దీంతో ప్రభుత్వ ఆశయానికే కాదు లబ్ధిదారుల ఆశల కు ఇసుక వ్యాపారులు గండి కొడుతున్నారనే విమర్శలున్నాయి.



### అక్రమ రవాణా జరుగు ప్రదేశాలివే ..

పాలేరు నియోజకవర్గంలో ని పలు ప్రాంతాల్లో ఇసుక అక్రమ రవాణా ఎదేశ్చగా సాగుతోంది. లి నేలకొండపల్లి మండల పరిధిలోని పాలేరు వాగు నుంచి పైనంపల్లి, రామచంద్రాపురం, సుర్దేపల్లి వద్ద జోరుగా ఇసుకను తరలిస్తున్నారు. కూసుమంచి మండలం రాజుపేట, గోరీలపాడు తండా, జక్కేపల్లి, తిరుమలాయపాలెం మండలంసుద్దవాగు తండా, కాకరవాయి,జూపెడ రూరల్ మండల పరిధిలోని కస్నాతండా సమీపంలోని ఆకేరు నుంచి ఇసుక అక్రమ రవాణా సాగుతోంది. ముదిగొండ మండలం మండలంలోని గందసిరి, పెద్దమండవ, మల్లారం నుంచి అక్రమార్కులు ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారు. ఎన్టీఆర్ కృష్ణా జిల్లా మల్కాపురం నుంచి వల్లబి మీదుగా ఖమ్మం జిల్లా కు ఇసుక అక్రమ రవాణా జోరుగా జరుగుతోంది.

### పేరుకే అనుమతులు..

ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇంటి నిర్మాణం కోసం అదే మండలంలో ఇసుక తీసుకొచ్చుకునేందుకు పర్మి షన్ ఇస్తున్నారు. ఉదయం 10 గంటల నుంచి 5 గంటల వరకు సమయాన్ని కేటాయిస్తూ పర్మిషన్ ఇస్తున్నారు. కానీ, ట్రాక్టర్ల యజమానులు మాత్రం ఇచ్చిన కూపన్‌ను దగ్గర పెట్టుకొని నాలుగు, ఐదు ట్రిప్పులు తోలకాలు చేపడుతున్నారు. ఉదయం 10 గంటల తర్వాతనే వెళ్లాలని, సాయంత్రం 5 గంటల తర్వాత ఇసుక తీయరాదనే నిబంధన ఉన్నా ట్రాక్టర్ల యజమానులు రాత్రి, పగలు అనే తేడానే లేకుండా అక్రమంగా తోలకాలు చేపడుతున్నారు. ట్రాక్టర్ యజమానులు నిబంధనలను తుంగలో తొక్కి రాత్రి వరకు ఇసుకను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

### అధికారుల నిఘా కరువు..

ఇసుకాసురులు ఎలాంటి అనుమతులు లేకుండా ఇతర గ్రామాలకు ఇసుక తరలిసు _న్నా పట్టించుకునే వారు కరువయ్యారని ప్రజలు అంటున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం పర్మిషన్ తీసుకొని ట్రాక్టర్ యజమానులు అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ, పంచాయతీ అధికారులు, పోలీసు పట్టించుకోవడంలేదని గ్రామాల్లో చర్చించుకుం టున్నారు. ఇటీవల పెద్ద మండవలో ఇసుక తోలే విషయంలో పెద్ద ఎత్తున గొడవలు జరిగినట్లుగా ప్రచారం జరిగింది.

### బడా నేతల కనుసన్నల్లోనే..?

యథేచ్ఛగా కొనసాగుతున్న ఇసుక అక్రమ రవాణాను బడా నేతలే పెంచి పోషిస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. మార్కెట్లో ఒక్కో ట్రాక్టర్ రూ. 5 వేలకు ధర పలుకుతుండడంతో ఆయా గ్రామాలకు చెందిన కొంత మంది బడా, చోటా మోటా నాయకులంతా అక్కడ ఇసుక మాఫియా పైనే దృష్టి సారించారు. దీంతో ఈ అక్రమ ఇసుక వ్యాపారం 3 ట్రాక్టర్లు 30 ట్రిప్పులుగా సాగుతుందని ఆరోపణలున్నాయి.

### ఇష్టారాజ్యంగా తరలింపు..

అధికారులు ఇస్తున్న కూపన్లను పట్టుకొని ట్రాక్టర్ల యజమానులు పెద్ద మొత్తంలో ఇసుక దందాకు తెరలేపినట్టు తెలుస్తోంది. ట్రాక్టర్‌కు ఒక కూ పన్ మాత్రమే అధికారులు ఇస్తున్నారు. సంబంధిత అధికారుల సిబ్బంది ఇంకా ట్రాక్టర్ల వద్దకు రాకముందే యథేచ్ఛగా ఇసుక తరలిస్తున్నారు. సిబ్బంది వచ్చిన తర్వాత తీసుకెళ్లే ఇసుకకు మాత్రం కూపన్లు చూపిస్తున్నట్లు తెలుస్తుంది. ఇంటి నిర్మాణం బేస్‌మెంట్ స్థాయిలో ఉంటే రెండు ట్రిప్పులకు కూపన్లు తీసుకొని వాటిని దగ్గర పెట్టుకొని నాలుగు, ఐదు ట్రిప్పులు తీసుకెళ్తున్నా పట్టించుకునే వారు కరువయ్యారు. ఒక కూపన్ ఒక ట్రిప్పునకు మాత్రమే వాడుకోవాల్సి ఉండగా అనేక ట్రిప్పులు జార వేయడం విమర్శలకు తావిస్తోంది. పర్యవేక్షణ లోపమే ఈ పరిస్థితికి కారణమని తెలుస్తుంది.

### ట్రాక్టర్‌కు రూ. 5 వేలు..

ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే వారికి దగ్గరలో ఉన్న వాగులో వాగు పరిధిలోని గ్రామపంచాయతీ నుంచి పర్మిషన్ తీసుకుంటే రూ. 3 వేలకు ట్రాక్టర్? ఇసుక విక్రయించాలి. ఇదే అదునుగా తీసుకున్న ట్రాక్టర్ యజమానులు పర్మిషన్లను సాకుగా చూపుతూ ఇందిరమ్మ లబ్ధిదారులకు కాకుండా చుట్టుపక్కల గ్రామాల్లో రూ.5 వేల చొప్పున అమ్ముకుంటున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రూ.2 వేలు అదనంగా రావడంతో ట్రాక్టర్ యజమానులు బయట మార్కెట్?లో విక్రయించేందుకు మొగ్గు చూపుతున్నారు. ఇకనైనా అధికారులు, చర్యలు తీసుకుంటారు లేదో వేచి చూడాల్సిందే.

# సామాజిక ఐక్యతే అభివృద్ధికి మూలం



**భద్రాద్రి బ్యూరో, మహా:** సామాజిక ఐక్యతే అభివృద్ధికి మూలమని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచారం శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం పలు ప్రాంతాల్లో సామాజిక వర్గాలు నిర్వహించిన కార్తీకమాస వనసమారాధన కార్యక్రమాలకు మంత్రి పొంగులేటి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని లక్ష్మీదేవిపల్లి మండలం హేమచంద్రపురం గ్రామపంచాయతీ పరిధిలోని పాపారావు మామిడి తోటలో భద్రాద్రి రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాస వనమహోత్సవం కార్యక్రమం ఘనంగా ఉత్సాహంగా సందడిగా జరిగింది. ఈ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కార్తీక వనసమారాధనలు మనసంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలని ఇలాంటి కార్యక్రమాలు సామాజిక ఐక్యతను కుటుంబ బంధాల అనురాగాన్ని దృఢపరుస్తాయని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు సమిష్టిగా కృషి చేసినప్పుడే ప్రాంతీయ అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం భద్రాద్రి రెడ్డి సంఘం సభ్యులు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. తర్వాత అందరితో కలిసి కలిసి భోజనం చేశారు. మంత్రి పర్యటన సందర్భంగా ప్రాంతాలన్నింటా సందడి వాతావరణం నెలకొంది. భద్రాద్రి రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్తీక మాస వనమహోత్సవం కార్యక్రమంలో రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు బుట్టం మాధవరెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రెడ్డి సంఘం పెద్దలు గౌరవ అధ్యక్షులు లెల్ల వెంకట్ రెడ్డి, గౌరవ సలహాదారు మేరెడ్డి జనార్దన్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ ఎర్రమల శ్రీనివాస్ రెడ్డి, ట్రెజరర్ కాసాని శ్రీనివాస్ రెడ్డి, సంఘం నాయకులు మన్నెం జవహర్ రెడ్డి, పైడిమల్ల శ్రీనివాస్ రెడ్డి, రెడ్డెం తులసి రెడ్డి, అన్నపురెడ్డి సుందర్ రెడ్డి, ముప్పాని సోమిరెడ్డి, రామ్ రెడ్డి నరేందర్ రెడ్డి, విప్లవ రెడ్డి, సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కమ్మవారి కష్టం ప్రపంచం గుర్తించిన విలువ



**ఖమ్మం, మహా:** కార్తీక మాసాన్ని పురస్కరించుకుని కమ్మ మహాజన సంఘం ఆధ్వర్యంలో చేరుకూరి వారి మామిడితోటలో ఆదివారం నిర్వహించిన వనసమారాధన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఉదయం నుంచే కుటుంబాల రూపంలో భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. పచ్చని మామిడితోట మధ్య ప్రత్యేకంగా అలంకరించిన పూజా మండపం, దీపాల కాంతులతో తీర్చిదిద్దిన వాతావరణం ఆ ప్రాంతాన్ని ఆధ్యాత్మిక క్షేత్రంలా మార్చింది. వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ కమ్మ కులం కృషి, పట్టుదల, నిబద్ధతకు ప్రతీక అని తెలిపారు. వ్యవసాయం నుంచి వ్యాపారం వరకు, సమాజ సేవ నుంచి శాస్త్రీయ పరిశోధనల వరకు కమ్మవారి పాత్ర అపారమని అన్నారు. కమ్మవారు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలపర్చడంలో చారిత్రాత్మకంగా కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. మాట్లాడుతూ ప్రపంచంలోని ఏ దేశానికెళ్లినా కష్టం, పట్టుదలతో ఎదిగిన కమ్మవారిని చూడవచ్చన్నారు. వ్యవసాయం నుంచి నూతన సాంకేతిక రంగాల వరకు కమ్మవారు తమ ప్రతిభను చాటుకుంటున్నారని అభిప్రాయపడ్డారు. యువత చరిత్ర, సాంప్రదాయాలు తెలుసుకుని సమాజాభివృద్ధికి మరింతగా సేవ చేయాలని సూచించారు. ఈ వేడుకలో ఎమ్మెల్సీ తాత మధు ,మాజీ ఎంఎల్సీ పొట్ల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, రాష్ట్ర గిరిజన సంఘాల సంఘం అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు వాసిరెడ్డి రామనాథం, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. వనసమారాధనలో నిర్వహించిన రుద్రాభిషేకం, దీపారాధన, వనపూజలు పాల్గొన్న వారిని ఆధ్యాత్మికంగా అలరించాయి. కుటుంబాలు కలిసి పూజలు చేయడంతో భక్తిరసమయం నెలకొంది. మహిళల కోలాటాలు, పిల్లల సాంస్కృతిక ప్రదర్శనలు కార్యక్రమానికి మరింత అందాన్ని జోడించాయి.

## నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారం పూర్తి చేయాలి



**కామేపల్లి,మహా:** నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారం పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్, కామేపల్లి, సింగరేణి మండలాల తహసిల్దార్ కార్యాలయాలను ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రతి మండలంలో తిరస్కరించిన దరఖాస్తులు, దానికి గల కారణాలను తెలియజేస్తూ నివేదిక అందించాలని తహసిల్దార్ లను ఆదేశించారు. ర్యాండెంగా తిరస్కరించిన దరఖాస్తులను క్రాస్ చెక్ చేయడం జరుగుతుందని, అనవసరంగా రెవెన్యూ సదస్సు దరఖాస్తులు తిరస్కరించినట్లు గుర్తిస్తే చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ హెచ్చరించారు. పెండింగ్ ఉన్న రెవెన్యూ సదస్సు దరఖాస్తులను వేగంగా పరిష్కరించడంతో పాటు ఆమోదించిన దరఖాస్తుల వివరాలను పూర్తిస్థాయిలో భూ భారతి పోర్టల్ లో 100 శాతం అప్ డేట్ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సాదా బైనమా దరఖాస్తులను ఎటువంటి తప్పిదాలు లేకుండా క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. సాదా బైనమా దరఖాస్తులలో ఏదైనా అక్రమాలకు పాల్పడినట్లు తెలిస్తే కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు. అదనపు కలెక్టర్ తనిఖీల సందర్భంగా తహశీల్దార్లు సుధాకర్, రమేష్, నాయబ్ తహసీల్దార్ షఫీ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

## సాహిత్యం ప్రజాస్వామీకరించబడాలి



**ఖమ్మం, మహా:** సాహిత్యం ప్రజాస్వామీకరించబడాలి,వర్గ దృక్పథం తో చరిత్ర ను స్థిరీకరణ చేయాలని ప్రఖ్యాత సాహితీ వేత్త ప్రొ.జయదీర్ తిరుమల రావు పరచయితలకు పిలుపు నిచ్చారు.ఆదివారం సాయంత్రం స్థానిక జిల్లా పరిషత్ మీటింగ్ హాలులో జరిగిన ఎన్.తిర్మల్ స్వీయ కవితా సంపుటి “మట్టి పువ్వు”పుస్తకం ఆవిష్కరణ అనంతరం సభలో ప్రసంగించారు.సాహిత్యం సామాజిక వాస్తవికతను,సమతుల్యతను వ్యక్తంచేయాలని అన్నారు.స్వీయ జీవిత వచనం లో రాయడం అవసరమని అన్నారు.పాటక వర్గాన్ని దృష్టిలో పెట్టుకొని రాయాలని అన్నారు.రచయిత ప్రతి అక్షరం సమాజానికి ఉపయోగపడేలా పుస్తకాలు ఉండాలన్నారు.ప్రజాస్వామీకరించిన రచయిత స్వీయ చరిత్ర రాయకపోతే చరిత్ర కూడా వక్రీకరించబడే అవకాశం ఉందని అన్నారు.తర్జమా అంటే బాష వ్యక్తీకరణ మాత్రమేకాదుబాషను ప్రజలు కు చేరవేసే పనితనం రచయిత కుండాలన్నారు.మట్టిపువ్వు స్వీయ వచన సంపుటి తిర్మల్ కాలం నుండి ప్రయోగాత్మక స్వీయ నిజ చరిత్ర గా నిలబడుతుంది అన్నారు.సెల్ పోను,ఫేస్ బుక్ లే వ్యాపకం అయిన చోట రచయితల పాత్ర అవసరం సమాజానికి చాలా ఉందని అన్నారు.తెలంగాణా సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్ మాట్లాడుతూ తిర్మల్ ఉద్యమాల నుండి ఎదిగిన కవి, రచయిత,ఆయన సామాజిక ఉద్యమాలనుండి పుట్టిన రచయిత అని అన్నారు.ప్రముఖ కదా రచయిత హనీఫ్ అద్యక్షతన జరిగిన పుస్తకావిష్కరణ సభలోప్రొ.గూడూరి మనోజా, ప్రముఖ కవి డాక్టర్ దిలావర్, సిపిఐ యంయల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నేత అవునూరి మధు, సాహితీ స్రవంతి మాజీకన్వినర్ కపిల రాంకుమార్, వికాస వేదిక జిల్లా కార్యదర్శి లెనిన్ శ్రీనివాస్, ప్రముఖ రచయిత సిహెచ్.ఆంజనేయులు,పుస్తకం రచయిత ఎన్.తిర్మల్ తదితరులు ప్రసంగించారు.సభకు ముందు ఇటీవల మరణించిన కవి అందెశ్రీ,, ఉపాధ్యాయ నేత కె.నారాయణ లకు సమావేశం రెండు నిముషాలు మౌనం పాటించింది

# సామినేని హంతకుల తేల్చేవరకూ పోరాటం



**ఖమ్మం, మహా:** సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు, రైతుసంఘం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ అధ్యక్ష, కార్యదర్శి, చింతకాని మండలం పాతర్లపాడుకు మాజీ సర్పంచ్ సామినేని రామారావు హత్య జరిగి నేటికీ 17 రోజులు అవుతున్నా దోషులను తేల్చటంలో పోలీసుశాఖ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఉద్యమ కార్యాచరణ చేపడుతామని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్రావు తెలిపారు. 19వ తేదీన కాంగ్రెస్, బీజేపీతర అఖిలపక్షాలతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తున్నా మని ప్రకటించారు. దీనికి ప్రజాస్వామ్య, ప్రజాతంత్రవాదులతో కలిసి రావాలని పిలుపు నిచ్చారు. ఈ సమస్యను ఇలా వదిలే ప్రసక్తే లేదని, నేరస్తులను అరెస్టు చేసే వరకూ ఉద్యమిస్తామని హెచ్చరించారు. అధికార పార్టీ ఒత్తిడి, ముఖ్యంగా మధిర నియోజకవర్గ శాసనసభ్యులు, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఒత్తిడి మేరకే విచారణలో జాప్యం జరుగుతోందని ఆరోపించారు. ఖమ్మంలోని సుందరయ్య భవనంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోతినేని మాట్లాడారు. సామినేని హత్య కేసు విచారణ పక్కదోవ పట్టేలా సాగుతోందన్నారు. అధికార పార్టీ ఒత్తిడికి తలగ్గి ఎంక్వైరీని ఇలాగే జాప్యం చేస్తే ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. అఖిలపక్షాలు, ప్రజాస్వామ్యవా దులతో కలిసి పోలీస్ స్టేషన్లను ముట్టడిస్తామని ప్రకటించారు. సామినేని కేసు విషయంలో పోలీసు విచారణ కనిపించే నేరస్తులను వదిలి కానరాని వారికోసం అన్వేషణలా సాగుతోందని పోతినేని అన్నారు. హత్య జరిగిన రోజే నేరస్తులు ఫలానా వాళ్లని రామారావు సతీమణి స్వరాజ్యం ఫిర్యాదు చేశారని తెలిపారు. గ్రామానికి చెందిన ఐదుగురు ఈ హత్యా నిందితుల్లో ఉన్నారని ఆమె పిటిషన్ ఇచ్చినా పోలీసులు దానిని పూర్తిగా పక్కన పెట్టేసి.. రామారావుకు కుటుంబ సమస్యలు ఏమున్నాయి? ఆయనకు పార్టీలో అంతర్గత సమస్యలు ఏమైనా ఉన్నాయా? ఆర్థిక సమస్యలు ఏమున్నాయి?.... రామారావు కుమారులు, కుమార్తె, మనవళ్లు, మనవరాళ్లు వాళ్లు చదువుకున్న కాలేజీలు, ఆ కళాశాలల్లో వారికి శత్రువులు ఎవరున్నారు? అని పోలీసులు విచారిస్తుండటం హాస్యాస్పదంగా ఉందన్నారు. నేరస్తులు ఫలానా వాళ్లూ అంటే వాళ్లను విచారించకపోగా, హత్య జరిగిన రోజు ఆ గ్రామ, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ప్రెస్మీట్లు పెట్టి ఏ తప్పుడు ఆరోపణలైతే చేశారో ఆ ప్రచారాలకు అనుగుణంగా పోలీసు విచారణ సాగుతోందన్నారు. ఇలా ఎన్ని రోజులు పోలీసు విచారణ సాగించినా దోషులు తేలే పరిస్థితి లేదన్నారు. ఇదీ రాజకీయ హత్య అంటే పోలీసు కమిషనర్ ఏమాత్రం సహించలేని పరిస్థితి కనిపిస్తోందన్నారు. జిల్లా అత్యున్నతమైన పోలీసు అధికారే ఇలా ఉన్నారంటే ఏ మేరకు అధికార పార్టీ ఒత్తిడి పనిచేస్తుందో అర్థం చేసుకోవాలన్నారు. ఈ హత్య వెనుక పొలిటికల్ బ్యాక్ గ్రౌండ్ ఉందని ఎవరంటే... వారిపైనే పోలీసు కేసులు నమోదు చేస్తామని సీపీ హెచ్చరించటం సరైన పద్ధతి కాదన్నారు. ఈ రూపంలో విచారణ కొనసాగితే సభ్యసమాజం, ప్రజాస్వామ్యం ఏమవుతుందని ప్రశ్నించారు. తాము చేసిన నేరాన్ని తప్పించుకోవటం కోసం చేసే ప్రచారాన్ని నమ్మి విచారణ సాగిస్తే దోషులను ఎప్పటికీ పట్టుకోలేదని తాము సీపీకి సూచించినట్లు తెలిపారు. ఇప్పటికీ విచారించే పద్ధతిలో మార్పురాలేదన్నారు. తాము పాతర్లపాడు గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా పెడదామని భావించే వ్యక్తిని, తమ పార్టీ పూర్తికాలం కార్యకర్తను, తమ పార్టీకి చెందిన రైతుసంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేశు విచారణకు రమ్మని మధిర సీఐ ఫోన్ చేయటాన్ని బట్టి విచారణ ఎంత పక్కదోవ పట్టేలా వెళ్తుందో అర్థం చేసుకోవచ్చని విశ్లేషించారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేశ్, కళ్యాణం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదినేని రమేష్, రాష్ట్ర సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మూడు ముక్కలాట పాలన నడుస్తోంది



**ఖమ్మం, మహా:** బీసీ రిజర్వేషన్ బిల్లులో మూడు పార్టీలు మూడు ముక్కల ఆట ఆడుతున్నారని ఎం ఎల్ సి ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ లు ధ్వజమెత్తారు. ఆదివారం ఖమ్మం జిల్లా తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు... రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్, ఎంఐఎం పాలన నడుస్తోందని వారు విమర్శించారు. పది సంవత్సరాల పాలనలో పక్క రాష్ట్రం ప్రజలు తెలంగాణాలో ఉంటే బాగుండేది అని అనుకునే వారిని, ఇప్పుడు అ పరిస్థితి లేదన్నారు. కేసీఆర్ హయాంలో ప్రజలకు అని సంక్షేమ పథకాలు అందాయని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని వారు న్నారు. జీవో జారీ చేయడం కోర్టు వేయడం కాంగ్రెస్ పార్టీకే చెల్లించిందన్నారు. బై ఎలక్షన్ లో అధికార పార్టీకే గెలుపు ఉంటుందని, దాని దృష్టిలో పెట్టుకొని స్థానిక సంస్థల ఎన్నికలు పెడితే మాత్రం కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడం ఖాయమన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదించాలని ఢిల్లీలో ధర్నా చేస్తే సరిపోతుందా అని ప్రశ్నించారు. ఏ రోజైనా కాంగ్రెస్ ఎంపీలు బీసీ రిజర్వేషన్ బిల్లు గురించి చర్చ పెట్టరా అని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఇద్దరు కలిసి బీసిలను మోసం చేస్తున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన తర్వాత హామీలను నెరవేర్చలేదని విమర్శించారు. బడుగు వర్గాల కోసం నందమూరి తారక రామారావు అనేక సంస్కరణలు తీసుకొచ్చారని గుర్తు చేశారు. రాష్ట్రంలో కచ్చితంగా జనాభా ప్రాతిపదిక రిజర్వేషన్ ఉండాలని బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీలో బిల్ ఆమోదించి రాష్ట్రపతి దగ్గరికి పంపించడం జరుగుతుందన్నారు.



# మంత్రి తుమ్మలను కలిసిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే

**ఖమ్మం, మహా:** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సేవలు, ప్రభుత్వ పథకాల అమలు వంటి పలు అంశాలపై సమావేశంలో విస్తృత చర్చ జరిగింది. ఎమ్మెల్యే నవీన్ యాదవ్ జూబ్లీహిల్స్ ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు, మౌలిక వసతుల బలోపేతానికి అవసరమైన చర్యలను మంత్రి కి వివరించారు. రోడ్లు, కాల్వలు, నీటి సమస్యలు, ట్రాఫిక్ సర్దుబాటు, వసతి వసతుల అభివృద్ధి వంటి అంశాలను ప్రస్తావిస్తూ నియోజకవర్గానికి ప్రభుత్వం మరింత సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సేవలో పూర్తిస్థాయిలో కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ప్రజల కోసం ఎప్పుడూ అందుబాటులో ఉంటూ, అభివృద్ధి కోసం ఆత్రుతగా కృషి చేసే యువ నాయకుడు నవీన్ యాదవ్ చూపుతున్న నాయకత్వాన్ని మంత్రి ప్రశంసించారు. జూబ్లీహిల్స్ ప్రాంత అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.

# ప్రజా ప్రభుత్వానికి ప్రజల సంపూర్ణ ఆశీస్సులు

**ఇల్లెందు,మహా:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితమే ప్రజా ప్రభుత్వానికి ప్రజల సంపూర్ణ ఆశీస్సులు ఉన్నాయనడానికి తిరుగులేని సాక్ష్యమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఉద్ఘాటించారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ రెండు కళ్లుగా భావించి ముందుకు సాగుతున్నామని, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నింటినీ చిత్తశుద్ధితో అమలు చేస్తుండడం వల్లే అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందుతున్నామని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం నాడు మంత్రి ఇల్లెందు పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఎంపీ పోరిక బలరాం నాయక్‌తో కలిసి విస్తృతస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రజా పాలన కేవలం అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి లక్ష్యంగానే సాగుతోందన్నారు. రూ.3 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన మంత్రి శ్రీనివాస రెడ్డి ఇల్లెందు పట్టణాభివృద్ధికి పెద్దపీట వేస్తూ సుమారు రూ.3 కోట్ల విలువైన పలు కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. సత్యనారాయణపురం, నెం. 2 బస్తీ, ఎన్జీవోఎస్ కాలనీల్లో వంతెనల నిర్మాణంతో పాటు, ఆర్ అండ్ ఆర్ కాలనీలో సిమెంట్ రహదారులు (సీసీ రోడ్లు), జంక్షన్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఇల్లెందు సమగ్రాభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇందుకోసం అధిక నిధులు కేటాయిస్తూ పనులను వేగవంతం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త నిల్వ కేంద్రాన్ని (బ్లడ్ స్టోరేజ్ యూనిట్) ప్రారంభించిన మంత్రి, రక్తదాన శిబిర ఏర్పాటును అభినందించారు. గిరిజన, పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నందుకు వైద్య సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఆసుపత్రి సేవలు 'భేష్' అని మెచ్చుకున్నారు. అదే సమయంలో, ఆసుపత్రి మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని ఐటీడీఏ పీవో రాహుల్‌ను ఆదేశించారు. తక్షణమే ఐసీయూ, ఆపరేషన్ గది, వెయిటింగ్ హాల్ షెడ్ నిర్మాణం చేపట్టాలని, అవసరమైన అంబులెన్స్‌ను మంజూరు చేయాలని సూచించారు. ఈ పనుల పురోగతి 15 రోజుల్లో స్పష్టంగా కనిపించాలని తెలిపారు. నూతనంగా నిర్మించ తలపెట్టిన వంద పడకల ఆసుపత్రి నిర్మాణం పనులను కూడా త్వరలోనే పూర్తి చేయిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అదేవిధంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల గిరిజన లబ్ధిదారులకు మంత్రి శ్రీనివాస రెడ్డి మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో రాహుల్, ఎస్పీ రోహిత్ రాజు, ఆర్డీవో మధు, ఇతర జిల్లా, నియోజకవర్గ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



FOLLOW: @ANNTELUGU
2-11-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



# మధిర చేరుకున్న ఎంఎల్‌సి కవిత

మధిర,మహా: ఎర్రుపాలెం మండలం జమలాపురంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకునేందుకు తెలంగాణ జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆదివారం రాత్రి మధిరకు చేరుకున్నారు. శాతవాహన సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్‌లో హైదరాబాద్ నుంచి బయలుదేరిన ఆమె మధిర రైల్వే స్టేషన్‌కి చేరుకున్నారు. మధిరలోని ఒక ప్రైవేట్ గృహంలో రాత్రి ఆమె బస చేస్తారు. అనంతరం సోమవారం ఉదయం జమలాపురం వెళ్లి శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకోనున్నారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు ఆమె పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తిచేశారు.